జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 3 | జూన్ | 2026 ◆ పేజీలు : 10

## ఖమ్మం వైద్యుల నిర్లక్ష్యానికి ఈ శిశువు సాక్ష్యం



**వైరా జూన్ 2 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని పుణ్య పురం గ్రామానికి చెందిన తాళ్లపాటి రేణుక కి జన్మించిన ఇద్దరు కవలల్లో ఒక మగ శిశువుకి ఆస్తమా రావటంతో ఆక్సిజన్ నిమిత్తం ఖమ్మం మాత శిశు హెల్త్ కేర్ కి తీసుకెళ్లారు పరిశీలించిన వైద్యులు ఆక్సిజన్ పెట్టే నేపథ్యంలో శిశు సంకలో ఇన్ఫెక్షన్ అయింది. శిశువు ఎడమచేతి భాగం అనుచితంగా ఏర్పడి నల్లగా మారడంతో మూడు రోజులపాటు తల్లిదండ్రులు వైద్యులను ప్రశ్నిస్తున్నప్పటికీ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ, తమ వద్ద స్కానింగ్ లేదని ప్రైవేట్ ఆస్పత్రిలో స్కానింగ్ తీసుకురమ్మని పంపించారు. అనంతరం స్కానింగ్ రిపోర్టు

మిగతా 2 లో...

# సంక్షేమం, అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన

6 లో..



**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

● కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ● ఖమ్మం జిల్లాలో 59,448 కొత్త రేషన్ కార్డులు – 2,01,163 మందికి కొత్తగా ఉచిత రేషన్ ● మహిళలు ఉచిత బస్సు ప్రయాణంతో రూ.303.55 కోట్ల మేర ఆదా ● గృహజ్యోతి ద్వారా 2,50,204 కుటుంబాలకు ఉచిత విద్యుత్ ● 458 స్వశక్తి భవన నిర్మాణ పనులు, 200 పరిశ్రమలకు అనుమతులు – మహిళలు,యువతకు ఆర్థిక బలోపేతం ● రూ.29 కోట్లతో రోప్‌వే, రూ.250 కోట్లతో అమృత్ పనులు – ఖమ్మం రూపురేఖలు మార్చుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ● రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

## నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం ఎమ్మెల్యే రాగమయి



- రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లను విడుదల చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి,నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశాలు పూర్తి చేసిన అనంతరం,రెండో విడత ఇందిరమ్మండ్లను, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండో విడత ఇళ్లను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి,సదాశివునిపాలెం, యాతాల కుంట,గంగారం గ్రామాల్లో గల అత్యంత నిరుపేదలను పరిశీలించి, వారికి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది అని, ఒక విడత ఇచ్చి,రెండో విడత కూడా వెంటనే ఇస్తున్నారు అంటే అభివృద్ధికి దోహదపడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి

మిగతా 2 లో...

## ఉపాదిహామీ కూలీల యాప్ తిప్పలు


- పని చేయకుండానే వెనుతిరిగిన ఉపాధి కూలీలు



2 లో...

## జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- గ్రామ, వార్డు సభల్లో సంక్షేమ పథకాలు, ఎస్ఐఆర్ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించాలి
- వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పారిశుధ్యం, త్రాగునీటి పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం పెంచాలి
- జిల్లాలో గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** గ్రామ సభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన

మిగతా 2 లో...

## నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముందు ముందు కూడా ఇదే తరహాలో అభివృద్ధి,సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించి,రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గంను అగ్రగామి స్థితిలోకి తీసుకురావటానికి కచ్చితమైన ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం వైద్యుల నిర్లక్ష్యానికి ఈ శిశువు సాక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

పరిశీలించిన తర్వాత, రిపోర్టు సీరియస్ గా ఉండటంతో హడావుడిగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి చెయ్యి తీసివేస్తే శిశువు బతుకుతాడని చెప్పారు. శిశువు దంపతులతో సంతకం తీసుకొని ఆపరేషన్ చేసి ఎడమచేతిని తొలగించారు. అభం శుభం తెలియని తల్లిదండ్రులు తమ బిడ్డను బతికించుకోవడం కోసం డాక్టర్లు చెప్పినట్టు విన్నారు. ఆస్తమా నివారణ కోసం పోతే ఏకంగా చేయి తీసేసిన దుర్ఘటన ఖమ్మంలో చోటుచేసుకుంది. ఈ విషయంపై తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత హైదరాబాదులో ప్రెస్ మీట్ పెట్టి అన్యాయాన్ని అడగడంతో విషయం వెలుగులోకి వచ్చింది వెంటనే అప్రమత్తమైన ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించంది. హ్యూమన్ రైట్స్ కమిషన్ హెచ్ఆర్సి నివేదిక ఇవ్వాలని ఖమ్మం డి ఎం హెచ్ ఓ కి నోటీసు ఇవ్వడం జరిగింది. ఇది ఇలా ఉండగా మంగళవారం టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా నాయకత్వం పుణ్యపురం చేరుకొని శిశువు విషయంలో జరిగిన ఘోరాన్ని తెలుసుకొని బాధితులకు భరోసనిచ్చారు. అనంతరం బాధిత తల్లి రేణుకతో టిఆర్ఎస్ చీఫ్ కలవకుంట్ల కవిత ఫోన్లో మాట్లాడి ఓదార్చారు తమ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రభుత్వం శిశువు పేరు మీద 25 లక్షలు డిపాజిట్ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యానికి వహించిన వైద్యులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి జి సుందర్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ, పార్టీ రాష్ట్ర నాయకులు బానోతు కిషన్ నాయక్, పార్టీ ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జి నాగేంద్ర, వైరా నియోజకవర్గ మైనార్టీ సెల్లు అధ్యక్షులు సయ్యద్ హతావుల్లా, ఎస్.కె హరీఫ్, పానుగంటి సురేష్, లక్ష్మయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు

## ఎదులాపురం మున్సిపాలిటీ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ప్రజా ఆకాంక్షల సాధనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ కూలీల యాప్ తిప్పలు

- **పని చేయకుండానే వెనుతిరిగిన ఉపాధి కూలీలు**



**నేలకొండపల్లి, జూన్ 2 ప్రజా జ్యోతి:** మండలంలో ఉపాదిహామీ పనులకు వెళ్ళే కూలీల కు అధునాతన యాప్ మొరాయించడంతో పనుల ను వదిలేసి వెనుతిరుగుతున్నారు. సాంకేతిక లోపాలు పేద కూలీల పొట్ట కొడుతున్నాయి. చేతినిండా పని దొరికి, నాలుగు పైసలు వెనకేసుకుందామనుకున్న కూలీలకు స్మార్ట్‌ఫోన్ యాప్ శాపంగా మారింది. మండల పరిధిలోని మంగాపురం గ్రామ పంచాయతీలో సోమవారం ఉపాధి హామీ పథకం పనుల్లో తీవ్ర కలకలం రేగింది. పనుల వద్ద కూలీల ఫోటోలు ఆన్‌లైన్ కాకపోవడంతో, విసిగిపోయిన కూలీలు తీవ్ర నిరాశతో పని చేయకుండానే ఇళ్లకు వెనుతిరిగారు.

### ››› సమస్యేమిటంటే..?

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసం 'నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్' (యన్ యమ్ యమ్ యస్) యాప్ ద్వారా కూలీల హాజరు, ఫోటోలను ఆన్‌లైన్ చేయడం తప్పనిసరి చేసింది. అయితే, మంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉపాధి పనుల క్షేత్రంలో సోమవారం ఉదయం నుంచే నెట్‌వర్క్ సమస్యలు, యాప్ సర్వర్ తలెక్కించడంతో కూలీల గ్రూప్ ఫోటోలు ఆన్‌లైన్ కాలేదు.

ఎంత ప్రయత్నించినప్పటికీ సాంకేతిక సమస్య వీడలేదు. ఉపాధి నిబంధనల ప్రకారం ఫోటో ఆన్‌లైన్ కాకపోతే ఆ రోజుకు సంబంధించిన వేతనం పడదు. గంటల తరబడి వేచి చూసినా సాఫ్ట్‌వేర్ ఓపెన్ కాకపోవడంతో, కష్టపడినా కూలి రాదనే భయంతో కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి నిష్క్రమించారు.

### ››› కూలీల ఆవేదన

"పొద్దస్తమానం ఎండలో కష్టపడటానికి సిద్ధంగా ఉన్నాం. కానీ ఈ ఆన్‌లైన్ తిప్పల వల్ల మాకు పని దొరకకుండా పోతోంది. ఉదయాన్నే లేచి పనుల దగ్గరకు వస్తే, ఫోటో పడటం లేదని వెనక్కి పంపించేస్తే మా కుటుంబాలు ఎలా గడవాలి?" అని పలువురు కూలీలు కన్నీరుమున్నీరయ్యారు.

### ››› అధికారులు స్పందించాలి

ప్రాంతీయంగా నెట్‌వర్క్ సమస్యలు ఉన్నప్పుడు ఆఫ్‌లైన్ ద్వారా లేదా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో హాజరు తీసుకునేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని కూలీలు కోరుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మంగాపురం గ్రామ పంచాయతీ ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని, సాంకేతిక లోపాలను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ››› నాగేశ్వరరావు ఏమంటున్నారంటే....

వాస్తవంగా యాప్ మొరాయించడంతో కూలీల కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తెల్లవారు ఝామున 5గంటలకే నిద్ర లేచి ,మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్ లను అప్రమత్తం చేస్తున్నాను. తో నెట్ వర్క్ లేక స్మార్ట్ ఫోన్‌లు మొరాయిస్తున్నాయని తెలిసింది. ప్రత్యామ్నాయ లేకపోవడంతో ఉపాధి కూలీలు వెన్ను తిరగాల్సిన వస్తుంది. ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే, అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది, తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

# జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పర్యావరణ వారోత్సవాలతో పాటుగా గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కార్యక్రమం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులు,కార్పొరేషన్ డివిజన్లలో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పర్యావరణ కార్యక్రమాలతో పాటు ఈ సభలను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.గ్రామ,వార్డు సభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియ జేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కాలువల అభివృద్ధి, సాగునీటి పనుల పురోగతిని కూడా గ్రామ సభలలో చర్చించాలని తెలిపారు. నాలుగు రోజుల వ్యవధిలో జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలని,దీనిని సమర్థవంతంగా నిర్వహించటం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.




గ్రామ సభలలో పంటల మార్పిడి విధానంపై వ్యవసాయ శాఖ విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎరువుల బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.

ఎరువుల నిల్వలు, డీలర్ల గోదాములపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.నకిలీ విత్తనాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాకు విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాలని వివరించారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో మురుగు కాల్వల శుభ్రత, త్రాగునీటి పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కల పెంపకం కార్యక్రమాలు, నీటి సంరక్షణ చర్యలు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణంపై గ్రామసభలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలు ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

రోడ్డు భద్రత, మొక్కలు నాటాడం, మహిళల భద్రత,పరిసర పరిశుభ్రతలపై గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం అకాల వర్షాలు,వరదలు తదితర విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లాలు ముందస్తు సన్నద్ధతతో ఉండాలన్నారు. జూన్ 4,6,8,10 తేదీలలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సభలు, పట్టణ ప్రాంతాలలో వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ సి.వి. ఆనంద్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, సెర్ప్ కమీషనర్ దివ్య,తదితర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, జెడ్పీ సీఈవో దీక్షా రైనా, డీఆర్డీవో శ్రీరాం, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి, వ్యవసాయ శాఖ అధికారులు డి.పుల్లయ్య,మధుసూదన్, సిపివో శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి భరోసా ఎమ్మెల్యే రాగమయి

- ఇందిరమ్మ ఇల్లు,నిత్య వసర సరుకులు పంపిణీ
- ఇల్లు కాలిపోయిన ఇంటికి చేయూతగా రూ..5 వేలు వితరణ



**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి)** మున్సిపల్ పరిధిలో గల వెంగళరావు నగర్ లో షేక్ బేబీ,రెహమాన్ ఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పూర్తి సామాను కాలిపోగా, ఆ సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం వాటిల్లలేదు. ఈ సంఘటన తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పూర్తిగా పరిశీలించి, బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు,బియ్యం,బట్టలురూ..5 వేలు తక్షణ సహాయాన్ని అందజేశారు. అప్పటికప్పుడే తాసిల్దార్, కమిషనర్ తో మాట్లాడి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేపించారు. నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబానికి ఈ విధంగా చేయూతనివ్వడంతో, కాలనీవాసులందరూ ప్రశంసలతో అభినందించారు. ఈ కార్యక్రమాలు మున్సిపల్ చైర్పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నా రావు, భాస్కర్,చల్లారి వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



**చింతకాని జూన్ 02 ప్రజాజ్యోతి** :మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆధ్వర్యంలో జగన్నాధపురం రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ప్రజల సుదీర్ఘ పోరాటం, ఉద్యమకారుల అంకితభావం, విద్యార్థుల త్యాగాలు, అమరవీరుల బలిదానాలు మరియు ప్రజల ఆకాంక్షల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైందని అన్నారు.తెలంగాణ ఆవిర్భావం కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాదని, అది స్వాభిమానం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం మరియు ప్రజాస్వామ్య ఆకాంక్షల విజయానికి ప్రతీక అని తెలిపారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం,గ్రామీణ పురోగతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగి దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మా ర్కె ట్ కమిటీ సెక్రటరీ నామాల శ్రీనివాస రావు, వైస్ చైర్మన్ పరసగాని తిరుపతిరా వు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగర్జున ,నర్సింశెట్టి శ్రీనివాస రా వు,బాబు రామిరెడ్డి , షేక్ కాసిం,మేకపోతుల రేవతి,వడ్డేల్లి వీర రాఘవులు, భూ క్య బాలాజీ, వెంకటప్పయ్య ,సత్యం గౌడ్,సింగు లక్ష్మి ,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకమును ఎగురవేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనైనది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా మరియు శ్రేణులతో కలిసి జాతీయ పతాకమును ఎగురవేసినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈరోజు మనందరికీ ఎంతో పవిత్రమైన,చారిత్రాత్మకమైన రోజుఅని.దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో వీరుల పోరాట ఫలితంగా సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకోవడం మనందరికీ గర్వకారణం.తెలంగాణ ప్రజల హృదయ స్పందనను అర్థం చేసుకుని, వారి చిరకాల స్వప్నాన్ని నిజం చేసిన ఘనత మన కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ఆనాటి యు పి ఎ చైర్ పర్సన్ సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం, పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ చేసిన అవిశ్రాంత పోరాటం వల్లే నేడు మనమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో స్వేచ్ఛగా శ్వాస తీసుకుంటున్నాం.నీళ్లు, నిధులు, నియమాలు అనే నినాదంతో సాగిన ఈ సుదీర్ఘ పోరాటంలో, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ ప్రజల పక్షానే నిలిచింది.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మరువకూడదు. వారి త్యాగఫలితమే ఈరోజుప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మరువకూడదు. వారి త్యాగ ఫలితమే ఈరోజు మనం చూస్తున్న స్వయంపాలనా తెలంగాణ.ఆనాడు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ.. నేడు తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోంది. రైతులు, యువత, మహిళల అభ్యున్నతే ధ్యేయంగా మన ప్రభుత్వం ముందుకు సాగుతోంది.గత పదేళ్ల పాలనలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులను, ప్రజాస్వామ్య ఆకాంక్షల అణచివేతను అధిగమించి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా బంగారు తెలంగాణను నిర్మించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని,తెలంగాణ ప్రజల భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేస్తూ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు పరుస్తున్న ప్రభుత్వ రథసారథులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు సహచర మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపి మనం అందరం ప్రజాపాలన గావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని,అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు విరించాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గడప గడపకు వెళ్లి వివరించాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు.అదేవిధంగా మరోసారి తెలంగాణ అమరవీరులకు జోహార్లుఅర్పిస్తూ,ఖమ్మం జిల్లా ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని,జై హింద్! జై తెలంగాణ! అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్,మొక్కా శేఖర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్,తాజా మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరు లక్ష్మీనరసింహారావు,కిలారు అనిల్ కుమార్,కల్వకుంట్ల గోపాల్,రామసహాయం హరిత రెడ్డి,దేవత్ శంకర్ నాయక్, కొట్టే రాజశేఖర్ జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ కమిటి మైనారిటీ అధ్యక్షులు షేక్ కైసర్ అబ్బాస్ భేగ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,కొట్టేముక్కల నాగేశ్వరరావు,విప్లవ కుమార్,ఆజ్గర్,నగర కాంగ్రెస్ నాయకులు కమతం రామకృష్ణ, సాధే శంకర్ ,పర్వత శ్రీనివాస్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, ఫజల్,కిలారు వెంకటరమణ,తిరుమలశెట్టి జయప్రకాశ్ నాయుడు, వసీం భాయ్,రమణ,యశ్వంత్,నాగేశ్వరరావువీరయ్య గౌడ్,కందుల శ్రీను,పుల్లారావు, బలుసు లక్ష్మీ,చల్లా ప్రతిభారెడ్డి,సుకన్య,అన్నపూర్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ 12 సంవత్సరాల సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం టీడీపీ కార్యాలయంలో టిడిపి జెండా మరియు జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులు ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ, ల చిత్రపటాలకు నివాళులర్పించి ఘనంగా తెలంగాణ ఆవిర్భవ వేడుకలు నిర్వహించి, తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం మాట్లాడుతూఅమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు.గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, దానికి ప్రభుత్వాలు, పాలకులు,నిబద్ధతతో వ్యవహరించాలని లేకుంటే తెలుగుదేశంపార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని హెచ్చరించారు, నాయకులు ఒక్కొక్కరుగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకున్నారు,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్,కొండబాల కర్ణాకర్, వనమా వాసు,వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య,పారిస్ వెంకన్న, మీగడ రామారావు, వాసిరెడ్డి భాస్కర రావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, గుండెపిన్ని నాగేశ్వరరావు,బోయిన వెంకన్న, మహిళా నాయకురాళ్ళు మేకల సత్యవతి,తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజిని, కామ అనిత, సౌలం లావణ్య, చింతనిప్పు నాగేశ్వరరావు,కూచిపూడి జై, కన్నీటి పృథ్వి,నల్లమల శ్రీనివాస్, బోడెపుడి రవి, చంద్ర రవి, అశ్విని కుమార్, రాయల కోటేశ్వరరావు, బిక్షపతి, నల్లమోతు సత్యనారాయణ,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు,చారి, నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు

- - అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటుందని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలలో అద్భుతంగా ప్రగతి సాధిస్తుందని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రాజకీయ నాయకత్వం ఆలోచనలు, కృషితో పాటు ఉద్యోగుల కృషి ఎంతో ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని,ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా సంక్షేమ పథకాలు చేరుతాయని, సంక్షేమ పథకాలను ఖమ్మం జిల్లాలో పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ ప్రాంత అభివృద్ధికి మనమంతా పునరంకితం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గేటి కారేపల్లి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం




**కారేపల్లి, జూన్ 2, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా గేట్ కారేపల్లిలో తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా సర్పంచ్ పూసం ఎల్లయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు భారతదేశంలో అత్యున్నత స్థాయిలో అభివృద్ధి చెందుతుంది, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నటువంటి పలు సంక్షేమ పథకాలు ప్రజా అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.అనూష,అంగనవాడి టీచర్లు నాగమణి, విజయ, లక్ష్మి, గేటు కారేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉప సర్పంచ్ కందుల సామేలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుడిపూడి నరసయ్య, నూకల రాములమ్మ, పొన్నం నాగమణి, సాయిన్నితిపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి తిరుమలరావు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ దోపిడీకి కాంగ్రెస్ పాలనతోనే స్వస్తి

- మద్దినేని బేబీ స్వర్ణకుమారి,తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి
- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..గత ప్రభుత్వ అవినీతి పాలనతో అప్పులపాలైన తెలంగాణను, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, ప్రగతి పథంలో నడిపిస్తోందని కొనియాడారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. గత పదేళ్లలో నిశ్చేష్టంగా మారిన పాలేరు నియోజకవర్గాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇళ్లు, రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలతో ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించే కార్యక్రమాన్ని క్రియాశీలంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ



**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి)**పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ఉచితంగా పాఠ్య పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం, తెలంగాణ ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలను అందిస్తుందని, విద్యార్థులంతా వాటిని సద్వినియోగం చేసుకొని, క్రమశిక్షణతో చదివి ఇంటర్ మంచి మార్కులతో, పాస్ కావాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు ప్రమీల, వనజా రాణి,కల్పన,సత్యనారాయణ, కృష్ణ వేణి,రామారావు, శ్వేత, సమ్మక్క,శిరోమణి,వెంకటేశ్వరావు,సౌజన్య, సీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జెండా ఎగర జాతీయ జెండా ఎగరవేసిన అధ్యక్షులు కురవెళ్ల ప్రవీణ్ కుమార్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం పద మూడవ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయ భవనము నందు అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్,జాతీయ జెండా ఎగురవేసినారు ప్రధాన కార్యదర్శి శ్రీ సోమా నరసింహారావు (జీ వై నరేష్ ) అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసినారు.తదుపరి మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు (బిఎన్ ), చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ ప్రధాన కార్యదర్శి,మిర్చి శాఖ అధ్యక్షులు మెంతుల శ్రీశైలం, సెంట్రల్ ఈసీ సభ్యులు రాయపూడి రవికుమార్,వంగవీటి హరీష్,సుకాసి శేషగిరిరావు,పోట్ల రామనాథం,దిగుమతి శాఖ అధ్యక్షులు వడ్డే వెంకటేశ్వర్లు,కార్యదర్శి యర్ర అప్పారావు,వెండి బంగారం శాఖ అధ్యక్షులు శ్రీ బంధు సూర్యం, కార్యదర్శి నకిరికంటి సతీష్, క్లాత్ ఇన్ రెడీమేడ్ శాఖ కార్యదర్శి గల్లా రవీంద్రనాథ్, కోల్డ్ స్టోరేజ్ శాఖ అధ్యక్షులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆయిల్ మిల్ శాఖ అధ్యక్షులు నున్న సత్యనారాయణ, అగ్రికల్చరల్ మోటార్ శాఖ అధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమోహన్, కిరాణం శాఖ కార్యదర్శి మంకాల మల్లేశ్వర్,కాన్వాసింగ్ శాఖ అధ్యక్షులు రాయల పురుషోత్తం,డిస్ట్రిబ్యూటర్ శాఖ అధ్యక్షులు బిక్కుమల్ల ప్రసన్నకుమార్, జనరల్ కార్యవర్గ సభ్యులు అప్పన పుల్లారావు,అమర జగన్మోహన్ రావు,ఆమంచి రవిచంద్ర,కందిబండ నరసింహారావు,గుంటుపల్లి దివాకర్ గుప్తా, జుట్టుకొండ చైతన్య, జంగిలి రమణ , బచ్చు మురళీకృష్ణ,బాల సన్మాత్ కుమార్,మల్లెల అప్పారావు,రచ్చ శ్రీనివాస రావు,విజయ కుమార్ జోహార్,సారిక పాపారావు,సిరికొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## గంగారంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి )**మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీలో సెక్రటరీ రవి, సర్పంచ్ కాకర్ల రేవతి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం,పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు పోరాటాలు చేసి, ఎందరి జీవితాలో బలిదానం చేసి,ఎన్నో సంవత్సరాలు కష్టపడి సాధించుకున్న మన తెలంగాణ అని, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు ఉన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరింది

- గేట్ కారేపల్లిలో ఇందిరమ్మ గృహప్రవేశాలు.
- సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు.



**కారేపల్లి, జూన్ 2, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేరిందని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు.సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లిలో మంగళవారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, హౌసింగ్ ఏఈ బి. నాగేంద్రబాబులు హాజరై వారి చేతుల మీదుగా కొండ సుమలత, మేడబోయినా లక్ష్మి, మర్రి జయమ్మ, కుర్ర నిర్మలలు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుగ్గినేని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న సొంతింటి కల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని, అందులో భాగంగా సింగరేణి మండలంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కృషితో పేదల సొంతంటి కల నెరవేరింది, త్వరలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మిగిలినటువంటి పేదలకు రెండో విడత ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరవుతాయి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హులైన పేదలందరికీ మంజూరవుతాయి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇంటి పథకం నెరవేరిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉప సర్పంచ్ కందుల సామెల్, పంచాయతీ కార్యదర్శి కె. అనూష, గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య,చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడుపూడి తిరుమలరావు, అంగన్వాడి ఉపాధ్యాయులు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కాలనీ గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చింతకాని జూన్ 02 ప్రజాజ్యోతి** :మండలంలోని రైల్వే కాలనీ గ్రామ పంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ ఆవిర్భావం జరిగి నేటికీ 12 సంవత్సరాలు అవుతుంది ఎందరో అమర వీరుల త్యాగఫలం తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడింది.పన్నెండు వందల మంది (1200) సుమారుగా ఆత్మబలిదానం చేసుకున్న తర్వాత ఏర్పడ్డ కొత్త రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో జరిగినటువంటి తెలంగాణ ఉద్యమం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు ఈ రోజు ప్రత్యేక తెలంగాణ ఎర్పడింది.ఈ రోజు మనం రైల్వే కాలనీ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ లో భాగంగా రైల్వే కాలనీ గ్రామ సర్పంచ్ లేతాకుల నాగేంద్ర, జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం ఉప సర్పంచ్ బండి నరేష్,వార్డ్ మెంబర్లు శిరసాని వెంకట రామకృష్ణ,లేత ఆకుల రవి,కొంగల మరియమ్మ, జక్కుల మానస,స్కూల్ టీచర్ సునీత మేడం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర ,పంచాయతీ సిబ్బంది మాతంగి రాము,మరియన్ మరియు గ్రామ పెద్దలు మొదలగు వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## వందనం గ్రామంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చింతకాని జూన్02 ప్రజా జ్యోతి :**మండల పరిధిలోని వందనం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ ఆవుల నాగేశ్వ రావు జాతీయ జెండా ఆవిష్కరించి, ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ.. దశాబ్దాల సుదీర్ఘ పోరాటం మరియు ప్రజల ఆకాంక్షల ఫలితం గా 2014జూన్ 02న తెలంగాణ భారతదేశంలో 29వ ప్రత్యేక రాష్టం, గా అవతరించిందని, ఎందరో అమరవీరుల త్యాగాల, విద్యార్థుల, ఆత్మ సమర్పణలు, ఉద్యమకారూల,సుదీర్ఘ పోరాటాలకు స్ఫూర్తి, ఈరోజు ప్రతీక గా నిలుస్తుందని సర్పంచ్ నాగేశ్వరావు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో.. ఉప సర్పంచ్ అమర్లపూడి శీను, గ్రామ సెక్రెటరీ అయినాల శ్రీనివాస్, వార్డ్ సభ్యులు సత్యనారాయణ,గ్రామ పెద్దలు ఆవుల సైదులు,మిట్టపల్లి కొండలరావు, పొన్నం శంకర్, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ షాపుల, టెంటు సామాను సప్లై, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు బహిరంగ వేలం

- పర్సా పట్టాభి రామారావు.
- కె వేణుగోపాలచార్యులు.



**కారేపల్లి, జూన్ 2, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల దుకాణాల సముదాయానికి, టెంటు సామాను సప్లై చేసుకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు సంబంధించి జూన్ 4వ తేదీ గురువారం నాడు ఆలయ ప్రాంగణంలో సుమారు సంవత్సరం పాటు షాపుల నిర్వహణకై బహిరంగ వేలం నిర్వహించబడుతుందని దేవాదాయ శాఖ ఈవో కె.వేణుగోపాలచార్యులు, ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్ష పట్టాభి రామారావు లు అన్నారు. కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో మంగళవారం వారు మాట్లాడుతూ టెంటు సామాన్లు సప్లై చేసుకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు 15-06-2026 తేదీ నుంచి31-05-2027వరకు పాటు లీజునకు,షాపుల లీజు 01-05-2026 తేదీ 30-04-2027 వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఈనెల 4వ తారీకు గురువారం మధ్యాహ్నం 2-00 లకు బహిరంగ వేలంపాట దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించబడును. ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.ఈ బహిరంగ వేలం దేవాదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/87 ప్రకారం కమిషనర్, దేవాదాయ శాఖ, హైద్రాబాద్ ఆమోదపు ఉత్తర్వులు లోబడి నిర్వహిస్తారన్నారు.ఈ వేలంపాటలో పాల్గొనువారు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. షాపు నెం.1,2,6 మరియు 7 షాపులను నెల కిరాయికి బహిరంగ వేలంపాట ద్వారా ఇస్తారన్నారు. పై షాపులకు లైసెన్స్ కాలపరిమిది 12 నెలలు మాత్రమే. ఉంటుందని తెలిపారు.షాపు కిరాయి 12 నెలలకు అయ్యే మొత్తం సొమ్ములో డిపాజిట్ నగదు పోను మిగిలిన నగదు వేలంపాట ముగిసిన వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలయును. లేనియెడల పాట రద్దుపరిచి హెచ్చు పాటాదారుడు అప్పటివరకు కట్టిన పైకం దేవస్థానం నిధులకు జమ కట్టి తిరిగి వేలంపాట నిర్వహిస్తామన్నారు. హెచ్చు పాట దారులు తమ సొంత ఖర్చులతో రూ॥100/- నాన్ జ్యూడిషియల్ స్టాంప్ పేపర్ పై లీజ్ డీడ్ అగ్రిమెంట్ వ్రాసి రిజిస్ట్రేషన్ చేయవలెను. ఇద్దరు సాక్షి సంతకములు విధిగా చేయవలెనని అన్నారు. పాట పాడదలుచుకున్నవారు దేవాదాయ శాఖ నియమనిబంధనలకు లోబడి పాడుకోవాలని, పాటలో పాల్గొనేవారు ఏదైనా ప్రభుత్వం వారు మంజూరు చేసిన గుర్తింపు ధ్రువీకరణ కార్డును వెంట తీసుకొని రావాలని వారు పేర్కొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ బోయిన కుమారి

- ఎస్ఎస్‌సీ టాపర్లకు ఘన సన్మానం





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జలగం నగర్ హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో నాలుగో వార్డ్ కౌన్సిలర్ బోయిన కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన ఎస్ఎస్‌సీ ఫలితాల్లో జలగం నగర్ హైస్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మండల ప్రథమ ర్యాంకు సాధించిన కే. త్రివేణి (559/600), మండల ద్వితీయ ర్యాంకు సాధించిన వి. కళ్యాణి (541/600)లను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. అలాగే విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. శ్యాంసన్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన కౌన్సిలర్ బోయిన కుమారి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు, ఏపీసీ చైర్‌పర్సన్ శ్రీమతి విజయలక్ష్మి , కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్, సాయి యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ళు కేటాయించాలి

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు
- తహసిల్దార్ చల్లూరి సుధాకర్ కు వినతిపత్రం అందజేసిన నాయకులు




**బోనకల్, జూన్ 2 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ళు కేటాయించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తహసీల్దార్ చల్లూరి సుధాకర్ కు వినతి పత్రాన్ని మంగళవారం అందజేసారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు, సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారన్నారు. అయితే వారిలో చాలా మంది స్వంత ఇల్లు లేదా ఇళ్ల స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాబట్టి అర్హులైన తెలంగాణ ఉద్యమకారులు, జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించేలా సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు చేశారన్నారు. వారి కృషి ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, అందువల్ల ఉద్యమకారులను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి, వారికి తగిన గౌరవం కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు అధికారిక గుర్తింపు కార్డులు ఇవ్వాలని,ఆరోగ్య, విద్య, ఉపాధి రంగాల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులలో ఉద్యమ కారులకు, జర్నలిస్టు లకు ఇళ్లు కేటాయించాలని, ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులను కూడా గుర్తించి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. జార్ఖండ్ , ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, గోవా ఉద్యమ కారుల మాదిరిగానే తెలంగాణ ఉద్యమ కారులకు పెన్షన్ అందించాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాల్లో ఉద్యమకారులను సన్మానించాలని కోరారు. పై సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు ఆ కె న పవన్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

- జెండాను ఆవిష్కరించిన ఎస్సై పోదిలి వెంకన్న



**బోనకల్, జూన్ 2 (ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎస్సై పొదిలి వెంకన్న ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. పోలీస్ సిబ్బంది పాల్గొని రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై పొదిలి వెంకన్న మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందికి ఎస్సై పొదిలి వెంకన్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## నూతన తాహసిల్దార్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బోనకల్, జూన్ 2 (ప్రజా జ్యోతి):** బోనకల్ మండలానికి నూతనంగా విచ్చేసిన తహశీల్దార్ చల్లూరి సుధాకర్ ను కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య బాలకృష్ణ నూతన తాహసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు శాలువాతో సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు తాహసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించే దానిలో తమ పాత్ర కీలకంగా ఉండాలని అన్నారు. అందుకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరీదు శ్రీనివాసరావు, బానోతు జ్వాల, గుగులోత్ చందు, మల్లెల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**బోనకల్, జూన్ 2 (ప్రజా జ్యోతి ):** మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అధికారులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.



మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చల్లూరి సుధాకర్ , మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రురావత్ రమాదేవి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై పొదిలి వెంకన్న జాతీయ పతాకాలను ఎగురవేశారు. విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏ డి ఈ యార్లగడ్డ వెంకట ఆనంద్ కుమార్ ,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని వేముల స్రవంతి, నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో డి ఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, మండల పశు వైద్యశాలలో మండల వైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య , మండల వ్యవసాయ కార్యాలయమునందు మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

## అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ

**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి)** అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని,కొత్తూరు సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,ఉపసర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తూరు లో వేడుకలు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో త్యాగాలు చేశారని, ప్రాణాలను సైతం అర్పించి, తెలంగాణ సాధించారని తెలియజేశారు. వారి పోరాట ఫలితమే ఈరోజు మనకు తెలంగాణ వచ్చిందని,అమర వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పద్మ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సంక్షేమం - అభివృద్ధి - సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన







**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణ ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పెవిలియన్ గ్రౌండ్ వద్దనున్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి నివాళులు అర్పించి, పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కమల్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే “ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా” పథకాన్ని నూతనంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.విద్యారంగంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1,187 ప్రభుత్వ పాఠశాలల్లో 61,065 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు, 6,300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.అభయహస్తం కార్యక్రమం క్రింద ఖమ్మం జిల్లాలో 59 వేల 448 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 2,01,163 మంది కొత్త లబ్ధిదారులకు ఉచిత రేషన్ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 4,70,591 రేషన్ కార్డుల ద్వారా 13,30,285 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.మహాలక్ష్మి పథకం క్రింద 2,45,069 మంది లబ్ధిదారులకు 14,04,752 గ్యాస్ సిలిండర్లను రూ.41 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని, మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఖమ్మం జిల్లా మహిళలు రూ.303.55 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాకు 16,243 ఇళ్లు మంజూరు కాగా, లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.441 కోట్లు జమ చేశామని తెలిపారు. 8,291 గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 2,50,204 కుటుంబాలకు రూ.236.60 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా 8 వేలకు పైగా స్వశక్తి భవనాలు నిర్మిస్తుండగా ఖమ్మం జిల్లాలో 458 వీఓ భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లుల స్థాపన వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నామని చెప్పారు.జిల్లాలోని 52,059 మహిళా సంఘాలకు రూ.57.15 కోట్ల వడ్డీ రాయితీ విడుదల చేశామని తెలిపారు.2025–26 ఆర్థిక సంవత్సరంలో రైతు భరోసా క్రింద 3,43,997 మంది రైతులకు రూ.270.93 కోట్ల నిధులు జమ చేశామని తెలిపారు. యాసంగి సీజన్‌లో 18,774 మంది రైతుల నుంచి 1,42,273 మెట్రిక్ టన్నుల ధాన్యం, 40,370 మంది రైతుల నుంచి 2,80,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి పథకం క్రింద గత రెండున్నర సంవత్సరాలలో 8,858 మంది లబ్ధిదారులకు రూ.88.68 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.ఖమ్మం జిల్లాలో విద్యుత్,సాగునీరు,వ్యవసాయంవిద్య,వైద్యం,గ్రామీణాభివృద్ధి,పట్టణాభివృద్ధి,మహిళా సాధికారత, ఉపాధి,క్రీడలు,పర్యాటకం రంగాల్లో వేల కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు.జిల్లాలో వివిధ 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో 16 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.20 కోట్లతో,12 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.110 కోట్లతో ఏర్పాటు చేశామని తెలిపారు. వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం రూ.15.90 కోట్ల వ్యయంతో 36 ఇంటర్ లింకింగ్ లైన్ల నిర్మాణం చేపట్టామని, 31 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లకు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో భూగర్భ కేబులింగ్ పనులు చేపట్టి ఆధునిక విద్యుత్ మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా జిల్లాలోని 2,718 ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు.సోలార్ స్వయం సమృద్ధి లక్ష్యంగా బోనకల్ మండలంలోని 22 గ్రామాలతో పాటు సిరిపురం, లక్ష్మీపురం, చెరువుమాదారం,రఘునాథపాలెం, శ్రీరామగిరి, లచ్చగూడెం గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు.విద్యా రంగంలో జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఐదు ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 28 పీఎం శ్రీ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, మరమ్మతు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.పాలేరు నియోజక ప్రాంతంలో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం వైద్య కళాశాల శాశ్వత భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతులకు భూ పట్టాలు అందించామని తెలిపారు.ప్రస్తుతం 1,12, 442 సాధా బైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ఏడాది కాలంలో సుమారు 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు.సాగునీటి రంగంలో సీతారామ ఎత్తిపోతల పథకం కింద రాజీవ్ లింక్ కెనాల్ పనులు పూర్తి చేసి వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేసే చర్యలు చేపట్టామని తెలిపారు. సత్తుపల్లి ట్రంక్ పనుల్లో భాగంగా యాతాలకుంట టన్నెల్ పనులను పూర్తి చేశామని చెప్పారు.మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 2,412 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు.107 కోట్లతో మున్నేరు–పాలేరు లింక్ పనులు, రూ.525.36 కోట్లతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం కొనసాగుతోందన్నారు.మధిర,ఎర్రుపాలెం మండలాల్లో నాగార్జునసాగర్ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు రూ.630 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి 33 వేల ఎకరాలకు సాగునీరు అందేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ 2025–26 సంవత్సరంలో 9,913 ఎకరాలలో కొత్త సాగును ప్రోత్సహించి రైతులకు రూ.23.30 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. ఖమ్మం మార్కెట్ యార్డును రూ.155 కోట్లతో మోడల్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తున్నామని, మద్దులపల్లి ప్రాంతంలో నూతన మార్కెట్ యార్డును పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.మిషన్ భగీరథతో పాటు 8,049 చేతి పంపులు, 1,342 పీడబ్ల్యూఎస్ పథకాలు, 292 సింగిల్ ఫేజ్ మోటార్లు, 268 మంచి నీటి బావుల ద్వారా తాగునీటి సరఫరా కొనసాగుతోందన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు రూ.21.30 కోట్లతో 108 పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ భవనం తుదిదశకు చేరుకుందని చెప్పారు. సత్తుపల్లి,వైరా ,ముదిగొండ , ఎ ర్రుపాలెం, తిరుమ లాయపాలెం,కూసుమంచి ప్రాంతాల్లో వందల కోట్ల రూపాయలతో ఆరోగ్య మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు కేంద్ర ఆర్థిక సంఘానికి సంబంధించి 2023–24, 2024–25 ఆర్థిక సంవత్సరాలకు రూ.86.37 కోట్ల నిధులను గ్రామాలకు విడుదల చేసినట్లు తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో 31 జాబ్ మేళాలు నిర్వహించి 336 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4న నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 654 మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని చెప్పారు. టీజీ ఐపాస్ ద్వారా రూ.436 కోట్ల పెట్టుబడులతో 200 పారిశ్రామిక యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి 1,391 మందికి ఉపాధి కల్పించినట్లు వెల్లడించారు. జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో 21 బ్యాచ్‌ల ద్వారా 1,605 మంది యువతీ యువకులకు బ్యూటీషియన్, కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర కోర్సుల్లో నైపుణ్య శిక్షణ అందించగా పలువురు ఉపాధి పొందినట్లు తెలిపారు. 2025–26 సంవత్సరంలో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో 24 పతకాలు,రాష్ట్రస్థాయిలో 314 పతకాలు సాధించారని చెప్పారు. 44 వేసవి క్రీడా శిక్షణా శిబిరాల ద్వారా 1,416 మంది క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. సీఎం కప్–2026 పోటీల్లో జిల్లా నుంచి 510 మంది పాల్గొని 72 పతకాలు సాధించారని పేర్కొన్నారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.8.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 400 మీటర్ల 8 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని వెల్లడించారు.పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద రూ.29 కోట్ల వ్యయంతో రోప్‌వే నిర్మాణ పనులు చేపట్టి 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పాలేరు సరస్సు అభివృద్ధికి రూ.5 కోట్లు,నేలకొండపల్లి బౌద్ధస్థూపం అభివృద్ధికి రూ.2.50 కోట్లు,మధిర పెద్ద చెరువులో పర్యాటక సౌకర్యాల కల్పనకు రూ.6 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.ఖమ్మం నగరంలో ప్రజలు సాఫీగా ప్రయాణం కొనసాగించేందుకు ఆరు ప్రధాన రహదారుల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద రూ.250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్‌టీపీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మధిరలో వైరా నదికి సమాంతరంగా రూ.65 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామని, సత్తుపల్లిలో రూ.15 కోట్లతో 34 అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 427 కిలోమీటర్ల రహదారులను రూ.1,230 కోట్ల అంచనాతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.మున్నేరు నదిపై రూ.180 కోట్లతో తీగల వంతెన నిర్మాణం కొనసాగుతోందన్నారు.ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ. 2,927.69 కోట్లతో 133 అభివృద్ధి పనులు మంజూరు చేయగా 23 పనులు పూర్తి చేసి మిగిలిన పనులు వివిధ దశలలో ఉన్నాయని పేర్కొన్నారు.గత రెండు సంవత్సరాలలో ఉపాధి హామీ పథకం క్రింద మొత్తం 4,078 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను రూ.173.73 కోట్ల అంచనా వ్యయం తో మంజూరు చేయగా 3,075 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, వీఓ భవనాలు, పీఎంజీఎస్‌వై రహదారులు, వంతెనలు,సీఆర్ఆర్ గ్రాంట్ల క్రింద చేపట్టిన పనులు గ్రామీణ మౌళిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను, అమరవీరుల కుటుంబ సభ్యులను ఉప ముఖ్యమంత్రి సత్కరించారు.పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పందిళ్లపల్లి, ఖమ్మం త్రివేణి పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన,సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థుల బృంద ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ శాఖ,తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), రవాణా శాఖ రోడ్డు భద్రత అంశాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు.ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను శకటాల ద్వారా సమర్థవంతంగా ప్రదర్శించిన అధికారులను అభినందించారు.శకటాల ప్రదర్శన అనంతరం రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన 10 మంది అర్హులైన లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి మంజూరు ఉత్తర్వులను అందజేశారు.తదుపరి వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు,ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది,విద్యార్థులు,స్వాతంత్ర్య సమరయోధులలు,వారి కుటుంబ సభ్యులు,మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాదిహామీ కూలీల యాప్ తిప్పలు

- పని చేయకుండానే వెనుతిరిగిన ఉపాధి కూలీలు



**నేలకొండపల్లి, జూన్ 2 ప్రజా జ్యోతి:** మండలంలో ఉపాదిహామీ పనులకు వెళ్ళే కూలీల కు అధునాతన యాప్ మొరాయించడంతో పనుల ను వదిలేసి వెనుతిరుగుతున్నారు. సాంకేతిక లోపాలు పేద కూలీల పొట్ట కొడుతున్నాయి. చేతినిండా పని దొరికి, నాలుగు పైసలు వెనకేసుకుందామనుకున్న కూలీలకు స్మార్ట్‌ఫోన్ యాప్ శాపంగా మారింది. మండల పరిధిలోని మంగాపురం గ్రామ పంచాయతీలో సోమవారం ఉపాధి హామీ పథకం పనుల్లో తీవ్ర కలకలం రేగింది. పనుల వద్ద కూలీల ఫోటోలు ఆన్‌లైన్ కాకపోవడంతో, విసిగిపోయిన కూలీలు తీవ్ర నిరాశతో పని చేయకుండానే ఇళ్లకు వెనుతిరిగారు.

### ››› సమస్యేమిటంటే..?

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసం 'నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్' (యన్ యమ్ యమ్ యస్) యాప్ ద్వారా కూలీల హాజరు, ఫోటోలను ఆన్‌లైన్ చేయడం తప్పనిసరి చేసింది. అయితే, మంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉపాధి పనుల క్షేత్రంలో సోమవారం ఉదయం నుంచే నెట్‌వర్క్ సమస్యలు, యాప్ సర్వర్ తలెక్కించడంతో కూలీల గ్రూప్ ఫోటోలు ఆన్‌లైన్ కాలేదు. ఎంత ప్రయత్నించినప్పటికీ సాంకేతిక సమస్య వీడలేదు. ఉపాధి నిబంధనల ప్రకారం ఫోటో ఆన్‌లైన్ కాకపోతే ఆ రోజుకు సంబంధించిన వేతనం పడదు. గంటల తరబడి వేచి చూసినా సాఫ్ట్‌వేర్ ఓపెన్ కాకపోవడంతో, కష్టపడినా కూలి రాదనే భయంతో కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి నిష్క్రమించారు.

### ››› కూలీల ఆవేదన

"పొద్దస్తమానం ఎండలో కష్టపడటానికి సిద్ధంగా ఉన్నాం. కానీ ఈ ఆన్‌లైన్ తిప్పల వల్ల మాకు పని దొరకకుండా పోతోంది. ఉదయాన్నే లేచి పనుల దగ్గరకు వస్తే, ఫోటో పడటం లేదని వెనక్కి పంపించేస్తే మా కుటుంబాలు ఎలా గడవాలి?" అని పలువురు కూలీలు కన్నీరుమున్నీరయ్యారు.

### ››› అధికారులు స్పందించాలి

ప్రాంతీయంగా నెట్‌వర్క్ సమస్యలు ఉన్నప్పుడు ఆఫ్‌లైన్ ద్వారా లేదా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో హాజరు తీసుకునేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని కూలీలు కోరుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మంగాపురం గ్రామ పంచాయతీ ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని, సాంకేతిక లోపాలను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ››› నాగేశ్వరరావు ఏమంటున్నారంటే

వాస్తవంగా యాప్ మొరాయించడంతో కూలీల కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తెల్లవారు ఝామున 5 గంటలకే నిద్ర లేచి , మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్ లను అప్రమత్తం చేస్తున్నాను. తో నెట్ వర్క్ లేక స్మార్ట్ ఫోన్ లు మొరాయిస్తున్నాయని తెలిసింది. ప్రత్యామ్నాయ లేకపోవడంతో ఉపాధి కూలీలు వెన్ను తిరగాల్సిన వస్తుంది. ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే, అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది, తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- అమరుల త్యాగాలను స్మరించుకున్న నాయకులు





**నేలకొండపల్లి, జూన్ 2 ప్రజా జ్యోతి:** మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రెవిన్యూ, మండల పరిషత్, విద్యుత్, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, , పోలీస్, , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెటర్నరీ కార్యాలయాలతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల లేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎందరో త్యాగధనుల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ, ఏవో, ఏఈ ఎస్సై, ఎఫ్ఆర్వో, మండల వైద్యాధికారి, మండల పశువైద్యాధికారి తోపాటు ఉపాధ్యాయులు, అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులు, ఏఈఓలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఉద్యమకారులు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

- పతాకాఆవిష్కరణ చేసిన సబ్ కలెక్టర్









**కల్లూరు, జూన్ 2 : ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్లూరు డివిజన్ కార్యాలయంలో మరియు పట్టణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మంగళవారం ఉదయం కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కల్లూరు డివిజన్ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, తహసిల్దార్ కార్యాలయం, విద్యాశాఖ, వెటర్నరీ కార్యాలయం మండల ప్రజా పరిషత్, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కల్లూరు మున్సిపల్ కార్యాలయం, సహా మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, కొత్తపల్లి జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తహసీల్దార్ బ్రహ్మేశ్వర రావు, ఎంపీడీవో చంద్రశేఖర్, సిడిపిఓ తిరుమల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, ఎంఈఓ పి. నివేదిత, గ్రామపంచాయతీ సర్పంచులు ఉపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్లు, పలు శాఖల అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముష్టికుంటలో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు



**బోనకల్, జూన్ 2 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఆత్మ గౌరవాని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు దోప్ప కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకులు బంధం నాగేశ్వరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డప్పు ప్రసాద్ , బాలు శ్రీను, చింతాల వెంకటేశ్వర్లు, అబ్బి , ఎస్ కే జానీ , బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు సునీల్ , ఖా, బొడ్డుపల్లి నరసరావు , బొడ్డుపల్లి మల్లయ్య , బొడ్డుపల్లి సాయి , పండగ గోపాలరావు, రాజవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగుల వంచ కరపత్రాలు ఓపెనింగ్ చేసిన తిర్లాపురం గ్రామ సర్పంచ్



**చింతకాని జూన్ 02 ప్రజాజ్యోతి :** మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-2027 విద్యాసంవత్సరము సంబంధించిన కొత్త అడ్మిషన్లు కరపత్రాలు గ్రామపంచాయతీ కార్యాలయంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో ఒత్తిడి లేని విద్యను ఉచితంగా అందించుటకు. ఎంపీసీ, బైపీసీ, సి ఈసి, హెచ్ ఈసి, ఏల్ఎం &డిటీ, ఏసిపి &ఎం మొదలకు ఈ కోర్సులు ఉన్నవి. నాగులవంచ జూనియర్ కళాశాల విద్యార్థులు భవిష్యత్తును వారి కలలను సాకారం చేయటమే లక్ష్యముగా భావించి పనిచేస్తున్న ప్రిన్సిపల్ శ్రీ పి.నవీన్ బాబు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను గత సంవత్సరం మా గ్రామంలో చదివిన విద్యార్థులు గంగోత్రి, నాగవేణి, నందిని, నివేదిత కాలేజీ లో చదివి అత్యధిక మార్కులు సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం టెన్త్ క్లాస్ విద్యార్థులు నాగులవంచ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ లో చేరి తిర్లాపురం గ్రామనికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మరియు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ నవీన్ బాబు, వరప్రసాద్ హయూబ్, కృష్ణారావు, విజయకుమార్, వెంకటరెడ్డి, శ్రీనివాస రావు, రాంబాబు, నాగేశ్వరావు, మల్లయ్య, వీరాంజనేయులు, గ్రామస్తులు, యువతీ యువకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివ సాయి నగర్ లో ద్విచక్ర వాహనం చోరీ

- ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనం అపహరణ




**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి)** పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లో గల శివ సాయి నగర్ అపార్ట్మెంట్లో ఇంటి ముందు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం చోరీకి గురైన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధితుడు దండు రవి వర్మ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి తన వ్యక్తిగత పనులు ముగించుకొని రాత్రి సమయంలో ఇంటిముందు తన ద్విచక్ర వాహనం సుజుకి యాక్సెస్, 2022 మోడల్ టీఎస్ 04 ఎఫ్/హెచ్ 0505 అను తన ద్విచక్ర వాహనాన్ని సోమవారం రాత్రి 12:00 గంటలకి ఇంటి ముందు పార్కింగ్ చేసి, లోపలికి వెళ్ళాడు. తెల్లవారి పొద్దున ఉదయం 06:00 గంటలకి చూడగా బైక్ చోరీకి గురైనట్లు గమనించాడు. స్థానిక పోలీస్ స్టేషన్లో బైక్ ఎత్తుకెళ్లారని బాధితుడు ఫిర్యాదు చేసినాడు.

## ఎందరో అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

♦ సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రామన్న పాలెం గ్రామ పంచాయతీ లో స్థానిక సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. దశాబ్దాల సుదీర్ఘ పోరాటం మరియు ప్రజల ఆకాంక్షల ఫలితం గా 2014జూన్, 2న తెలంగాణ భారతదేశం లో 29వ ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణను ఏర్పాటు చేశారు. ఎందరో అమరవీరుల త్యాగాల, విద్యార్థుల, ఆత్మసమర్పణలు, ఉద్యమకారుల, సుదీర్ఘ పోరాటాలకు ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి మదన్ మోహన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సెక్రెటరీ గోపీచంద్ ఉప సర్పంచ్ నందిగం ప్రభాకర్ రావు,అంగన్వాడి టీచర్స్ జిల్లెల్ల పద్మ నంద్రు ఝాన్సీ బొబ్బిళ్ళపాటి శిరీష, వార్డు మెంబర్స్ పంచాయతీ గుమ్మస్తాలు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాలేరు ఆర్.సి. జూన్ 2 ప్రజాజ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ప్రజా ఆకాంక్షల సాధనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచులు, వైస్ సర్పంచులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి , సిడిసి చైర్మెన్ ఎరబోలు సూర్యనారాయణ రెడ్డి,నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ , రామసహాయం బాలకృష్ణ రెడ్డి,మాదాసు ఉపేందర్ ,జూకూరి గోపాల్ రావు , బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి ,కంచర్ల జీవన్ రెడ్డి, వివిధ గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కూరకుల గోపి మృతి పట్ల మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, 'జనంసాక్షి' బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపి ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గోపి మరణవార్త తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్ట్ గోపి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## మధిర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భవదినోత్సవం వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి** స్థానిక తెలుగుదేశపార్టీ కార్యాయంలో ఉదయం 8:30గంటలకు మల్లాది హనుమంతరావు అధ్యక్ష తన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి రాష్ట్ర విభజన కోసం పోరాడిన ప్రొఫిసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి,జాతీయ జెండాను ఆ విష్కరించి, జాతీయ గీతం జయ జయహే మనతెలంగానా గీతాలాపన చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి,అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లాది హనుమంతరావు,మార్నిడి పుల్లారావు,బోడెపూడి రేవతి,ములకలపల్లి వినయ్ కుమార్,మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణరాష్ట్ర ఏర్పాటుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మద్దతు లేఖ ఇచ్చారన్నారు. ప్రాంతాలుగా విడిపోయిన తెలుగువారమంతా ఒక్కటే,మనగౌరవన్ని కాపాడుకుందామని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అని,పార్టీపుట్టిందే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులో అని జాతీయ పార్టీలు ఏ రాష్ట్రంలో అయినా పోటీచేసే హక్కువుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతీతిష్ట ఆత్మ కంగా తీసుకున్న గృహలక్ష్మి పథకాన్ని వేలైంత త్వరగా అమలు అమలుచెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలోపట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు గద్దల ప్రకాశరావు,పాశం రామనాథం ,వీరవల్లి కోటేశ్వరావు,మన్నేపల్లి రత్నకుమారి,కోనేరు రాణి,గద్దం మల్లిఖర్జున అనుమోలు షతీష్,వేల్పుల కొండ,గద్దల నరసింహారావు,కేశవపట్నం రామయ్య,చెన్నం స్వామి,కృష్ణమూర్తి,పోతినేని కోటేశ్వరావు,ఈదర వెంకటేశ్వరావు,వట్టికొండ మోహనరావు,సిరపంగి ఆశీర్వాదం,గార్లు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మంగాపురం తండాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ అశోక రాణి



**నేలకొండపల్లి, జూన్ 2 ప్రజా జ్యోతి :** దశాబ్దాల కల తెలంగాణ స్వరాష్ట్రం కల నెరవేరిన రోజు జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగాపురం తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ ధీరావత్ అశోకా రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అశోక రాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.అధికారుల సూచనల మేరకు గ్రామంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.తెలంగాణ కవులు, కళాకారులు,ఉద్యమకారుల పట్ల రేవంతన్న సర్కార్ సానుకూలంగా స్పందించి పథకాల అమలులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఎంతోమంది నిరుపేదల సొంతింటి కల నెరవేరుతున్నందుకు పేద లబ్ధిదారులు,ప్రజలందరూ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాధాకృష్ణమూర్తి, కోటేశ్వరావు, గోబ్రియా నాయక్, సీతయ్య నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## పొంగులేటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**ఖమ్మంలో ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పలు డివిజన్లో మంగళవారం పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేశారు. అందులో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలోని పెద వెంకటగిరి, బీసీ కాలనీలో పొంగులేటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సొంత నిధులతో అందజేస్తున్న రూ.10,000 ఆర్థిక సహాయాన్ని 12వ డివిజన్‌లో ఇటీవల మరణించిన చిన్నబోయిన మంగమ్మ, నెత్తికొప్పుల కృష్ణయ్య, బొమ్మ దశరథ కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసిన నాయకులు, ఆర్థిక సహాయం వారికి కొంత మేర ఊరటనిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదిలాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్, అజ్మీర అశోక్ నాయక్, సాయి యాదవ్. 12వ వార్డు నాయకులు చప్పిడి గోవిందరావు, చిన్నబోయిన వెంకటనారాయణ, పెద్దగొల్ల చిన్నబోయిన లక్ష్మీనారాయణ, కందుకూరి వెంకటనారాయణ, గోగుల శ్రీనివాసరావు, 13వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరావు, , 9వ వార్డు అధ్యక్షుడు బైరు ఉపేందర్, 8వ వార్డు అధ్యక్షుడు సంగాని వెంకటేష్, 12వ వార్డు కార్యదర్శి మొర్రిమేకల జగన్ (వీరబాబు ), నెత్తికొప్పుల వెంకన్న, ఓగబోయిన శివ, మొర్రిమేకల సైదులు, మెండే వెంకటేష్, బొమ్మ శీను, కనకం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డతండా గ్రామపంచాయతీ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ జర్పుల అనసూర్య



**పాలేరు ఆర్.సీ జూన్ 02 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం ఎర్రగడ్డతండా గ్రామపంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భాగంగా మంగళవారం సర్పంచ్ జర్పుల అనసూర్య శ్రీనివాస్ నాయక్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బోడ రమేష్ , వైస్ ప్రెసిడెంట్ కొడవత్ హరిబాబు , వార్డు సభ్యులు పానుగోతు సౌందర్య , జర్పుల పద్మ , బానోతు అచ్చమ్మ ,బానోతు నాగమణి , కొడవత్ మోతిలాల్ , బానోతు శ్రీరామ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు రాములు నాయక్ , జర్పుల తావురియా నాయక్ మాలోతు మంగ్య నాయక్ ,బానోతు భోజ్య నాయక్ ,ఫీల్డ్ ఆఫీసర్, పంచాయతీ సిబ్బంది పానుగోతు ఉపేందర్, కొడవత్ కిషన్, బానోతు కిరణ్ గ్రామ పాఠశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు గ్రామపెద్దలు, గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్డ్‌లో సత్తా చాటిన గిరిజన బిడ్డ కార్తీక్

- ఆల్ ఇండియా ఎస్ టి క్యాటగిరిలో 225 వ ర్యాంకు
- కార్తీక్ విజయం బోనకల్ గ్రామానికి గర్వకారణం
- గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ
- కార్తీక్ ముందు ముందు ఉన్నత శిఖరాలకు చేరాలి
- అభినందించిన గ్రామ పెద్దలు






**బోనకల్, జూన్ 2(ప్రజా జ్యోతి):** జేఈఈ అడ్వాన్స్ లో బోనకల్ గ్రామానికి చెందిన గిరిజన బిడ్డ బానోత్ కార్తీక్ ప్రతిభ చాటాడు.బోనకల్ మండల కేంద్రానికి చెందిన బానోతు మురళి పార్వతి దంపతుల కుమారుడు బానోత్ కార్తీక్ జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మకమైన ప్రతిభను చాటి జేఈఈ అడ్వాన్స్డ్–2026 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా ఎస్టి కేటగిరిలో 225 వ ర్యాంకు సాధించి గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచాడు. కార్తీక్ తన కృషి, పట్టుదలతో ఈ అరుదైన విజయాన్ని అందుకున్నాడు. నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టిన కార్తీక్ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జేఈఈ అడ్వాన్స్ లో అర్హత సాధించాడు. అత్యుత్తమ ర్యాంకును కైవసం చేసుకుని ఐఐటీలో ప్రవేశానికి అర్హత పొందాడు. కార్తీక్ సాధించిన ఈ ఘన విజయాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి అధ్యక్షత వహించగా, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన కార్తీక్‌ను శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాలు అందజేసి అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో విశిష్ట ర్యాంకు సాధించడం గొప్ప విషయమని, కార్తీక్ విజయం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు కొనియాడారు. సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... కార్తీక్ సాధించిన విజయం బోనకల్ గ్రామానికి, గిరిజన తండాకు గర్వకారణం అని, అతని కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఇతర విద్యార్థులకు స్ఫూర్తినివ్వాలనీ అన్నారు. కార్తీక్ మాట్లాడుతూ... తన విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని తెలిపారు.గ్రామ ప్రజలు, బంధుమిత్రులు కార్తీక్‌కు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ పాలక వర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట పోస్టర్ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన రావినూతల గ్రామ సర్పంచ్ భద్రు నాయక్
- పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి
- గ్రామస్తులను కోరిన సర్పంచ్ బద్రు నాయక్



**బోనకల్, జూన్ 2 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని రావినూతల గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, విద్యా ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న "బడిబాట" కార్యక్రమం పోస్టర్‌ను మంగళవారం గ్రామ సర్పంచ్ భద్ర నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్య అభివృద్ధికి పునాది.. ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు , నాణ్యమైన భోజనం పలు సంక్షేమ పథకాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఉప సర్పంచ్ దొండపాటి సత్యనారాయణ, వార్డు మెంబర్ బానోతు కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబానికి ఆర్థిక సహాయం

- గుగులోత్ సంతోష్.



**కారేపల్లి, జూన్ 2, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోనిదుబ్బ తండ గ్రామపంచాయతీ లో మల్టీ పర్పస్ వర్కర్‌గా గత 20సంవత్సరాలగా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన భారత రమేష్ దశదిన కార్యక్రమాలు మంగళవారం నిర్మించారు.గ్రామ ప్రజలకు, గ్రామపంచాయతీకి విశేష సేవలు అందించిన బానోతు రమేష్ అకాల మరణం చెందడం అత్యంత విషాదకరమని దుబ్బ తండ గ్రామానికి చెందిన యువ నాయకులు గుగులోత్ సంతోష్ పేర్కొన్నారు.రమేష్ మరణంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో ఉండటంతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మానవతా దృక్పథంతో గుగులోత్ సంతోష్ మృతుని కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దివంగత బానోతు రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగారం తండా సర్పంచ్ నూనావత్ కిరణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ
- బోనకల్ గ్రామపంచాయతీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ జ్యోతి



**బోనకల్, జూన్ 02(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ అన్నారు. బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి కొండ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ప్రజల సహకారంతో బోనకల్ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, మాజీ సర్పంచ్ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, యార్లగడ్డ రమేష్, తేళ్లూరి రమేష్, అంతోటి స్వామి, పాసంగులపాటి కోటేశ్వరరావు, గంగుల పుల్లయ్య, గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు, అధికారులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, ఐకెపి సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యర్రబోయినపల్లిలో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు



**కల్లూరు, జూన్ 02:** ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని యర్రబోయినపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాలకవర్గం పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి బీజం పడిందన్నారు. తెలంగాణ సాధనలో ప్రాణత్యాగానికి సైతం లెక్కచేయని ప్రజల పోరాటం గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని తరాలు మారిన చరిత్ర గుర్తు పెట్టుకుంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పార్టీలకతీతంగా కట్టుబడి పనిచేయాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ,ఆశా వర్కర్లు అంగన్వాడీలు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చింతకాని జూన్02 ప్రజాజ్యోతి :**మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కొమ్ము ప్రభు జాతీయ జెండా ఆవిష్కరించి, ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు తరువాత మొక్కలు నాటడం జరిగింది వారు మాట్లాడుతూదశాబ్దాల సుదీర్ఘ పోరాటం మరియు ప్రజల ఆకాంక్షల ఫలితం గా 2014జూన్, 2న తెలంగాణ భారతదేశంలో 29వ ప్రత్యేక రాష్టం,గా అవతరించిందని, ఎందరో అమరవీరుల త్యాగాల, విద్యార్థుల, ఆత్మ సమర్పణలు, ఉద్యమకారూల,సుదీర్ఘ పోరాటాలకు స్ఫూర్తి, ఈరోజు ప్రతీక గా నిలుస్తుందని సర్పంచ్ కొమ్ము ప్రభు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు వార్డ్ సభ్యులు షేక్ మీరా సాహెబ్ గ్రామ సెక్రెటరీ గండు శశికళ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ నబి కూచిపూడి సురేష్ షేక్ మదర్ ఆళ్ల శ్రీనివాసరావు బద్రి కాశి ఆళ్ల మాధవరావు బండి యాకోబు నంద్యాల అప్పారావు పృద్వి శ్రీనివాసరావు షేక్ ఖాసిం అంగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్స్ గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపి మృతికి జర్నలిస్టుల ఘన నివాళి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపి అకాల మరణం చెందడం పట్ల జర్నలిస్ట్ లోకం తీవ్ర దిగ్భ్రాంతిని,సంతాపాన్ని వ్యక్తం చేసింది.మంగళవారం గోపి స్వగ్రహము పాపటపల్లి గ్రామానికి వెళ్లి భౌతిక కాయాన్ని టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 జర్నలిస్ట్ యూనియన్ల బృందం సందర్శించింది.యూనియన్ ప్రతినిధులు, జర్నలిస్టులు ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.గోపి మరణం స్థానిక జర్నలిజం రంగానికి, ముఖ్యంగా ఖమ్మం జిల్లా మీడియా రంగానికి తీరని లోటని యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్ట్‌గా ఆయన అందించిన సేవలను,వృత్తి పట్ల ఆయనకున్న నిబద్ధతను ఈ సందర్భంగా సహచరులు గుర్తుచేసుకున్నారు.ఎల్లప్పుడూ తోటి జర్నలిస్టుల సమస్యలపై స్పందించే మంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు.ఆయన ఆత్మకు సద్గతి కలగాలని ఆకాంక్షిస్తూ,కూరాకుల గోపి కుటుంబ సభ్యులకు ఈ కష్టసమయంలో జర్నలిస్ట్ లోకం అండగా ఉంటుందని యూనియన్ ప్రతినిధులు భరోసా ఇచ్చారు.ఆయన అకాల మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ నివాళులర్పించిన టిడబ్ల్యూజేఎఫ్, హెచ్ 2843 యూనియన్ల ముఖ్య నాయకులు,జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్,టీబీజేఏ ఖమ్మం నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్,సహాయ కార్యదర్శి చెన్నం శెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష

- **తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**



**మధిర ప్రజా జ్యోతి** అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని,సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి, సామాజిక భద్రత,మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మధిర మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి.ముందుగా మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటాన్ని, తెలంగాణ ప్రజల త్యాగాలను గుర్తించిన సోనియా గాంధీ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించారని తెలిపారు.అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష అని,ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ కార్యదర్శి సిబ్బంది, కార్మికులు,వివిధ రాజకీయ పార్టీకి చెందిన నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

- **పలుచోట్ల జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాగమయి**
- **అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ**





**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి )** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పలుచోట్ల హాజరై మంగళవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అమర వీరుల స్తూపం, మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా అమరవీరులకు పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరు శతాబ్దాల సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ సాధించారని, ఎందరో మహానుభావులు, పోరాటాలు చేసి బలిదానాలు చేసి, ఆత్మహత్యలకు పాల్పడి, తెలంగాణ కోసం ఎనలేని కృషి చేశారని,వారందరికీ నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత అభివృద్ధికి తిరుగుండదని,ప్రత్యేక పరిపాలన ఉంటుంది కాబట్టి,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగులవంచ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చింతకాని జూన్ 02 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జాతీయ గీతాలాపన,జాతీయ జెండావిష్కరణలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా సర్పంచ్ నారగాని రాంబాయి జాతీయ జెండా ఆవిష్కరించి,ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ.. దశాబ్దాల సుదీర్ఘ పోరాటం మరియు ప్రజల ఆకాంక్షల ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశంలో 29వ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందని,ఎందరో అమరవీరుల,విద్యార్థుల,ఆత్మ సమర్పణలు,ఉద్యమకారుల, సుదీర్ఘ పోరాటాలకు స్ఫూర్తి. ఈరోజు ప్రతీకగా నిలుస్తుందని సర్పంచ్ నారగాని రాంబాయి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ బుద్దె చిరంజీవి,వార్డ్ సభ్యులు కంభం సునీత,గంధం ఇందిర,బైరు రేణుక,అన్నెపోగు రవి,గురీజాల జయకుమార్,గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య,సామినేని అప్పారావు,ముత్తినేని వెంకటేశ్వర్లు,వెచ్చా మంగపతి రావు,ఆలస్యం రవి, కందరబోయిన కొండలు,గంధం కృష్ణ,గార్లపాటి కాంతారావు, అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్స్,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మూడవ విడత దోస్త్ అడ్మిషన్లు ప్రారంభం



**మధిర ప్రజా జ్యోతి** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ అడ్మిషన్ల మూడవ దశ కొనసాగుతోందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్లకు ఈ నెల 15 చివరి తేదీ కావడంతో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెబ్ ఆప్షన్లకు ఈ నెల 16 వరకు అవకాశం ఉందని, ఇంతకు ముందు దశలలో నమోదు చేసుకోలేని విద్యార్థులుకూడా మూడవ దశలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీహెచ్‌డీ, సెట్, నెట్ అర్హతలు కలిగిన అధ్యాపక బృందం పనిచేస్తోందని తెలిపారు. విశాలమైన ప్రాంగణం, పచ్చని చెట్ల నడుమ ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం ఉందన్నారు. కళాశాలలో గ్రంథాలయం, వర్చువల్ డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్ వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అన్ని ఆధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఉన్న మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇతర వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ – 9440257256, వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ 9441786508, దోస్త్ సమన్వయకర్త డా. ఎస్. ఇందిర 9553359879, డా. పి. సుజాత 9177734879 లను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వేంసూరు మే 2 ప్రజాజ్యోతి** మండలంలోని వెంకటాపురం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నాయకుల సేవలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాధు లక్ష్మి , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామ ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.